www.samasamajam.in

# సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం... తెలుగు దిన పత్రిక

తెలంగాణ | మంగళ వారం, 08 నవంబర్ 2022 | ఎడిటర్ : గోసుకొండ వృద్విరాజు | సంపుటి - 07, సంచిక-184 | పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

## 11న విశాఖ పర్యటనకు ప్రధాని మోడీ

ఆందోళనకు సిద్ధం అవుతున్న స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు

మూడ్రోజుల పాటు ఆందోళనలు ఉధృతంచేస్తామని ప్రకటన



**విశాఖపట్టణం,నవంబర్7(సమ సమాజం):** ప్రధాని నరేంద్ర మోదీకి విశాఖ పర్యటనలో నిరసన సెగ తగిలే అవకాశాలు ఉన్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించడంపై ఉద్యోగులు మోదీకి తమ నిరసనను వ్యక్తం చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 9 నుంచి మూడు రోజుల పాటు విశాఖలో తమ ఆందోళనలను ఉధృతం చేసేందుకు విశాఖ స్టీల్ ప్లాంట్ పోరాట సమితి కార్యాచరణ రూపొందించింది. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించడం వలన తమ కుటుంబాలు అనుభవిస్తున్న భాధలు ప్రధాని మోదీకి తెలిసేలా తమ నిరసన ఉంటుందని పోరాట సమితి నాయకులు 3లో

## గులాబీ బాస్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్న కూసుకుంట్ల


ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశం





**హైదరాబాద్, నవంబర్ 7 (సమ సమాజం):** మునుగోడు ఉప ఎన్నికలో గెలిచిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సోమవారం ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. తనకు అవకాశమిచ్చి తన విజయానికి కారణమైనందుకు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ., సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూసుకుంట్లకు శుభాకాంక్షలు తెలిపిన సిఎం కెసిఆర్ శాలువాతో ఆయనను సత్కరించి దీవించారు. కాగా...మునుగోడు అభ్యర్థి విజయం కోసం కృషి చేసినందుకు పార్టీ నేతలను సిఎం కెసిఆర్ ఈ సందర్భంగా అభినందించారు. పార్టీ మీద, నాయకత్వం మీద విశ్వాసంతో మునుగోడు ప్రజలు టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించారని సిఎం పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కార్యాచరణలో పెట్టేందుకు పూనుకోవాలని సిఎం కెసిఆర్ సూచించారు. సంబంధిత శాఖల మంత్రులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ అందుకు తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మంత్రి జగదీశ్ రెడ్డిని సిఎం కెసిఆర్ ఆదేశించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రి జి. జగదీశ్ రెడ్డి నేతృత్వంలో ప్రజాప్రతినిధులు పలువురు పార్టీ నేతలు సిఎం కెసిఆర్ ను కలిసారు. సిఎంను కలిసిన వారిలో మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యేలు గ్యాదరి కిశోర్, కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, గొంగిడి సునిత, బొల్లం మల్లయ్య యాదవ్, ఆశన్నగారి జీవన్ రెడ్డి, పైల్ల శేఖర్ రెడ్డి, సైదిరెడ్డి, రవీంద్ర కుమార్ నాయక్, భాస్కర్ రావు, ఎమ్మెల్సీ ఎం.సి కోటిరెడ్డి, పార్టీ నేత సోమా భరత్ కుమార్, ఉమా మాధవరెడ్డి చైర్మన్లు దూదిమెట్ల బాలరాజు, మేడె రాజీవ్ సాగర్, ఎ. సందీప్ రెడ్డి, మందాడి సైదిరెడ్డి చాడా కిషన్ రెడ్డి, వేంరెడ్డి నర్సింహారెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో సుప్రీం కీలక తీర్పు



మరణశిక్ష పడ్డ ముగ్గరి శిక్ష రద్దు

**న్యూఢిల్లీ,నవంబర్7(సమ సమాజం):** పదేళ్ల క్రితం ఢిల్లీలో 19 ఏళ్ల యువతిపై హత్యాచారం కేసులో మరణ శిక్ష పడిన ముగ్గురిని సుప్రీంకోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. వివరాల్లోకి వెళితే.. 2012 ఫిబ్రవరిలో హర్యానాలోని రేవారీ జిల్లా రోధాయి గ్రామ శివారులోని ఓ పొలంలో తీవ్ర గాయాలతో కూడిన బాధిత యువతి మృతదేహాన్ని గుర్తించారు. దీనిపై ఢిల్లీలోని చావాలా పోలీసు స్టేషన్లో కేసు నమోదైంది. అత్యాచారానికి పాల్పడిన తర్వాత ఆమెపై కారులోని 3లో

## చివరి రోజు రాహుల్ జోడోయాత్ర

యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



**కామారెడ్డి,నవంబర్7(సమ సమాజం):** కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర మొదలైంది. సోమవారం ఉదయం బిచ్కుంద మండలం పత్లాపూర్ వద్ద యాత్ర ప్రారంభమైంది. మరోవైపు నేటితో తెలంగాణలో రాహుల్ పాదయాత్ర ముగియనుంది. సాయంత్రం 4 గంటలకు మేనూరు గ్రామం వద్ద బహిరంగ సభలో రాహుల్ పాల్గొంటారు. అనంతరం మహారాష్ట్రలోకి యాత్ర ప్రవేశించనుంది. సరిహద్దుల్లో రాహుల్ యాత్ర బాధ్యతలను మహారాష్ట్ర నేతలకు ప్రవేశించనున్న అప్పగించనున్నారు. రాష్ట్రంలో జరిగే చివరి సభకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నేతలు భారీ జనసమీకరణ జరుపుతున్నారు. ఇప్పటికే పిసిసి చీఫ్రేవంత్, ఉత్తమ్ కుమార్, మల్లు భట్టి విక్రమార్క తదితరులు అక్కడికి చేరుకున్నారు.

## మునుగోడు ఓటమితో రేవంత్‌కు కొత్త చిక్కులు

వ్యతిరేకులు మరింత గళం విప్పే అవకాశాలు

పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో శ్రమించాల్సిందే

అసమ్మతి నేతలను నెట్టుకు రావడమూ కష్టమే



**హైదరాబాద్,నవంబర్7(సమ సమాజం):** తెలంగాణ కాంగ్రెస్‌లో పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డివ్యతిరేకులు కోరుకున్నదే మునుగోడులో జరిగిందని చెప్పాలి. మునుగోడులో గెలిస్తే.. కాంగ్రెస్ తన స్థానం నిలబెట్టు కుందని చెప్పుకోవచ్చు..ఓడిపోతే రేవంత్ నాయకత్వ వైఫల్యంగా ప్రచారం 3లో

## కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు

తనతో చర్చించాలని విద్యాశాఖ మంత్రికి సూచన

ప్రభుత్వానికి లేఖ రాసిన గవర్నర్ తమిళసై



**హైదరాబాద్,నవంబర్7(సమ సమాజం):** విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగ నియామకాల భర్తీని పర్యవేక్షించే 'కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు' ఏర్పాటుకు ఉద్దేశించిన బిల్లుపై రాష్ట్ర ప్రభుత్వానికి గవర్నర్ తమిళిసై లేఖ రాశారు. రాజ్ భవన్ కు వచ్చి ఈ బిల్లు గురించి తనతో చర్చించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి ఆమె సూచించారు. గత 8 సంవత్సరాలుగా వర్సిటీల్లో రిక్రూట్మెంట్స్ ఎందుకు చేయలేదో చెప్పాలని ప్రశ్నించారు. రిక్రూట్మెంట్స్ చేస్తే ఎలా చేస్తారు. లోకల్ అభ్యర్థులకు ఎంతమేరకు ప్రాధాన్యత ఉంటుంది ? కేటగిరీల విభజన ఎలా ఉంటుంది ? అనే అంశాలపై రాష్ట్ర సర్కారును గవర్నర్ వివరణ కోరారు. యూజీసీ గైడ్ లైన్స్ ప్రకారం రిక్రూట్మెంట్స్ చేయాల్సిన అవసరం ఉందని లేఖలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. మధ్యలో ఎన్నికల కోడ్ వస్తే వర్సిటీల్లో నియామక పక్రియలు నిలిచిపోయే అవకాశం ఉందని గవర్నర్ ఆందోళన వ్యక్తం చేశారు. 'కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు' ఏర్పాటుకు సంబంధించిన అంశంపై గవర్నర్ తమిళిసై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ 3లో

## ప్రజలంతా కెసిఆర్ వెంటే ఉన్నారు



మునుగోడు ప్రజల తీర్పుతో బిజెపికి గుణపాఠం

నీకంఠేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపిన కవిత

**నిజామాబాద్,నవంబర్7(సమ సమాజం):** ఎన్నిక ఏదైనా ప్రజలంతా కేసీఆర్ వెంటే అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మునుగోడు ఎన్నికల ఫలితాలపై కవిత మీడియాతో మాట్లాడుతూ.. అవాకులు చవాకులు చేసిన బీజేపీ నేతలకు మునుగోడు ప్రజలు సరైన సమాధానం ఇచ్చారన్నారు. మునుగోడులో ప్రజలు 3లో

## టిఆర్ఎస్ పేరు మార్పుపై పార్టీ ప్రకటన

పబ్లిక్ నోటీస్ ఇచ్చిన గులాబీ నేత ■ ఇసి నిబంధనల మేరకు అభ్యంతరాలపై నోటీస్




**హైదరాబాద్,నవంబర్7(సమ సమాజం):** పేరు మార్పునకు సంబంధించి టీఆర్ఎస్ పార్టీ పబ్లిక్ నోటీస్ ఇచ్చింది. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చడంపై అభ్యంతరాలు తెలియజేయాల్సిందిగా కోరింది. అభ్యంతరాలు ఉంటే నెల రోజుల్లోగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు తెలపాలని ఈ పబ్లిక్ నోటీస్ లో పేర్కొంది. పార్టీ ప్రెసిడెంట్ పేరుతో ఈ ప్రకటన వెలువడింది. ఈ ఏడాది అక్టోబర్ 5 దసరా పండుగ రోజున టీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సమితి పేరును భారత రాష్ట్ర సమితిగా మారుస్తూ పార్టీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. పార్టీ కార్యకలాపాలను జాతీయ స్థాయిలో విస్తరించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు పార్టీ నియమావళిలో మార్పులు చేశామని స్పష్టం చేసింది. పార్టీ పేరు మార్పునకు సంబంధించిన సమాచారాన్ని కొన్ని రోజుల క్రితం కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ కూడా రాశారు. ఈ క్రమంలోనే టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్ గా మారుస్తూ రాజ్యాంగంలో చేసిన సవరణలకు జనరల్ బాడీ సమావేశం ఆమోదం తెలిపింది. పార్టీ పేరు మార్పుపై టీఆర్ఎస్ బహిరంగ ప్రకటన జారీ చేసింది. పార్టీ పేరును 'భారత్ రాష్ట్ర సమితి'గా మారుస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొంది. అధ్యక్షుడు కేసీఆర్ పేరిట జారీ అయిన ఈ ప్రకటనలో పార్టీ కొత్త పేరుపై ఎవరికైనా అభ్యంతరాలుంటే పంపాలని అందులో సూచించారు. అభ్యంతరాలను 30 రోజుల్లోపు కేంద్ర ఎన్నికల సంఘానికి పంపాలని పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధలన ప్రకారం.. ఇప్పటికే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీకి పేరు మార్పు, ఇతరత్రా సవరణలు ఉంటే వాటిపై అభ్యంతరాలను స్వీకరించాల్సి 3లో

## నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా

షోకాజ్నోటీస్‌కు సమాధానం కూడా ఇచ్చా

భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్,నవంబర్7(సమ సమాజం):** తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. తనకు ఇచ్చిన 3లో

## బిజెపి, టిఆర్ఎస్ కోట్లు గుమ్మరించాయి



కోమటిరెడ్డి కోవర్ట్ రాజకీయాలు చేశారు

రాజకీయాలంటేనే భయమేస్తోంది

మీడియా ముందు పాల్వాయి స్రవంతి ఆవేదన 3లో

## యాదాద్రిలో కార్తీక శోభ

ఆలయానికి పోటెత్తిన భక్తులు



**యాదాద్రి,నవంబర్7(సమ సమాజం):** కార్తీకమాసం రెండవ సోమవారం కావడంతో యాదగిరిగుట్టకు భక్తులు పోటెత్తారు. కార్తీకమాసంలో యాదాద్రిలో సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించడం భక్తుల అనాయితీ. ఈ నేపథ్యంలో సత్యనారాయణ స్వామి వ్రత మండపం భక్తులతో కిటకిటలాడుతోంది. కార్తీక దీపాలు వెలిగించి భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ధర్మ దర్శనానికి 2 గంటల సమయం పడుతోంది. చంద్రగ్రహణం సందర్భంగా యాదగిరి గుట్ట ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలను 3లో

## కెటిఆర్ ఆరోపణలు అవాస్తవం

నైతిక విజయం రాజగోపాల్ రెడ్డిదే

జమునా హాచరీస్‌పైనా విమర్శలు తగవు: వివేక్



**హైదరాబాద్,నవంబర్7(సమ సమాజం):** తనపై మంత్రి కేటీఆర్ చేసిన ఆరోపణలను బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు జీ. వివేక్ వెంకటస్వామి తీవ్రంగా ఖండించారు. తమపై చేసిన ఆరోపణల్లో ఏ ఒక్కటీ నిజం కాదని స్పష్టం చేశారు. హైదరాబాద్ కోకాపేటలో తమ కంపెనీ కోసం ల్యాండ్ కొనుగోలు చేస్తే .. హవాలా లావాదేవీలు జరిగాయాంటూ కేటీఆర్ తప్పుడు ప్రకటన చేశారంటూ మండిపడ్డారు. కంపెనీ కోసం తాము భూమి కొనడం తప్పా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆరోపించారు. గత ఎనిమిదేళ్లలో టీఆర్ఎస్ నాయకులు సొంత ఆస్తులను మాత్రమే పెంచుకున్నారని చెప్పారు. కేసీఆర్ పరిపాలనలో 3లో

## సంపాదకీయం

# రేపటి ఎన్నికలపై పంజా విసరనున్న ధనపులి !

రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణను ధనిక రాష్ట్రంగా ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికలను కూడా ఖరీదైనవిగా మార్చుతారని బహుశా ఎవరూ ఊహించలేదు. ఎన్నికల్లో విపక్ష పార్టీలు ప్రజల వద్దకు వెళ్లలే నంత ఖరీదైనవిగా మార్చేశారు. ఉమ్మడి ఎపిలో టిడిపి హయాంలో ఎన్నికలను డబ్బుమయంగా మార్చిన ఘనత చంద్రబాబుదే. దబ్బులతో ఓట్లను కొనుగోలు చేయడం అలవాటు చేసిన వ్యక్తిగా చంద్రబాబు చరిత్ర లో నిలిచారు. ఆయన ద్బబులను వెదజల్లి సీట్లను రాబట్టారు. దబ్బులున్న వారినే కోటరీగా చేసుకుని పాలన సాగించారు. ఇప్పుడు కెసిఆర్, జగన్ కూడా అదేదారిలో నడుస్తున్నారు. కేంద్రంలోని బిజెపి పాలకులు కూడా ఇందుకు భిన్నంగా ఏమీ లేరు. మొత్తంగా ఎన్నికల ఖర్చును దడిసి మోపెడు చేసిన కెసిఆర్ వాటిని ఇతరులకు అందకుండా చేసిన ఘనుడనే చెప్పాలి. తెలంగాణలో ఎన్నికలను ఇంత ఖరీదైన వ్యవహారంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది. అయితే, ధనపులిపై స్వారీ చేస్తున్న కెసిఆర్ ఇలా ఎంతకాలం ముందుకు పోగలరు. అన్ని వేళలా దబ్బులతో ఓట్లను కొనగగలమా అన్నది ఆలోచించాలి. ఏదో ఒకరోజు ప్రతి రాజకీయ పార్టీ కూడా ఈ నేరానికి చింతించక తప్పని పరిస్థితి వస్తుంది. అధికారం కోసం ఒకరు, ఉన్న అధికారాన్ని కాపాడుకోవడానికి ఇంకొకరు ఎన్నికల సమయంలో వందలు, వేలకోట్లు ఖర్చు చేసుకుంటూ పోవడానికి రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి కూడా సహకరించదని గుర్తించాలి. ఎపిలో జగన్ ప్రభుత్వ డబ్బులను పందేరం చేస్తూ ఓట్ బ్యాంక్ సృష్టిం చుకుంటున్నారు. ఇది కూడా శాశ్వతం కాదని గుర్తించాలి. ప్రజల డబ్బుతో అభివృద్ది చేయకుండా కనీసం రోడ్లు కూడా వేయకుండా ఓటుబ్యాంక్ సృష్టించామనుకుంటే పొరపాటే. భస్మాసుర హస్తం లాగా ఇదే వారిని దెబ్బకొట్టగలదు. కేసీఆర్ అధికార వ్యవస్థలను వినియోగిం చుకోవడం, డబ్బులను విచ్చలవిడిగా పందేరం చేయడం, పోలీసులను గుప్పిట్లో పెట్టుకోవడం ముందు బీజేపీ ఆటలు సాగలేదు. అంతేగాకుండా వారి తుంపిళ్ల బలం సరిపోలేదు. లితంగా పోలింగ్ ముందు ఓటర్లకు హామీ ఇచ్చిన విధంగా డబ్బు పంచలేక బీజేపీ నాయకులు చేతులెత్తేశారు. పోల్ మేనేజ్‌మెంట్‌లో కూడా తనదే పైచేయి అని కేసీఆర్ రుజువు చేసుకున్నారు. మరోవైపు ఎనిమిదేళ్లుగా దూరం పెట్టిన కమ్యూనిస్టులను అక్కున చేర్చుకున్నారు. వారు కూడా ఎప్పుడెప్పుడు పల్లకి దొరుకుతుందా ఎక్కేద్దామన్న ఆత్రుతలో ఉండడంతో టిఆర్‌ఎస్‌కు కలసి వచ్చింది. ఫలితంగా మునుగోడు లో టీఆర్‌ఎస్‌దే పైచేయి అయ్యింది. అయితే మునుగోడు ఉప ఎన్నికవల్ల తెలంగాణలో వచ్చే మౌలిక మార్పు ఏమైనా ఉంటుందా అంటే,ఉండదనే చెప్పాల్సి ఉంటుంది. ఎందుకంటే గతంలో హుజూర్ నగర్, నాగార్జునసాగర్ ఉప ఎన్నిల్లో గెలుపు తరవాత కూడా పెద్దగా మార్పులు లేవు. అభివృద్ది కార్యక్రమాలు కూడా లేవు. కేవలం టిఆర్‌ఎస్ ఖాతాలో మరో సీటు వచ్చిపడిందన్న ఆనందం తప్ప మరోటి ఉండదు. అయినా మునుగోడు ఉప ఎన్నిక జరగడానికి ఆ రెండు పార్టీల మధ్య నెలకొన్న పంతమే కారణం. ఓరకంగా బిజెపికి కూడా ఇదో గుణపాఠం కావాలి. ఎందుకంటే దేశంలో పెద్దగా ప్రభావ వంతమైన పలన సాగడం లేదు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా చోటు చేసుకున్న పోకడలు తెలంగాణలోని ఇతర నియోజకవర్గాలపై ప్రభావం చూపడం ఖాయం. ప్రజలు ఇకముందు దబ్బుకే ప్రాధాన్యం ఇస్తారు. దబ్బులు పంచితేనే ఓటేస్తామని భీష్మించు కుంటారు. ఓటుకు నోటుకు అధికారముద్ర పడినట్లే. ఓటర్లతోపాటు కార్యకర్తలు, నాయకులను కూడా డబ్బు ఇచ్చి తమతో ఉంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని మునుగోడులో ప్రచారం లో పాల్గొన్న పలువురు ఎమ్మెల్యేలు వాపోతున్నారు. ప్రధాన పార్టీలు పోటీపడి మరీ డబ్బులు పంచుతు న్నాయని వార్తలు రావడం తో మునుగోడు ఓటర్లను అదృష్టవంతులుగా ఇతరులు పరిగణించారు. దీంతో తెలంగాణవ్యాప్తంగా ఉప ఎన్నిక కోసం డిమాండ్లు పెరిగాయి. మునుగోడు ఉప ఎన్నిక ప్రభావం తెలంగాణ సమాజంపై ఎలా ఉండ బోతుందన్నదే ఇప్పుడు అర్థంకాని ప్రశ్నగా మిగిలింది. ఒక్క ఎన్నిక కోసం వందల కోట్లు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంటే సామాన్యులు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనగలరా అన్నది కూడా ఇక అనుమానమే. సామా న్యుల సంగతి అటుంచితే ప్రతిపక్షాలు, డబ్బున్నవారు కూడా ఎన్నికల్లో పోటీపడగలవా అన్న సందేహం ఏర్పడింది. మునుగోడు తరవాత ఇక డబ్బులున్న బడా వ్యాపారవేత్తలు మాత్రమే లేదా నల్లధనం ఉన్న వారు మాత్రమే పోటీకి అర్హులు కాగలరని రుజువైంది. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్‌ఎస్‌తో, కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీతో డబ్బు విషయంలో పోటీపడ లేక చేతులెత్తే యాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో సాధారణ ఎన్నికల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంటుందని భావించడానికి లేదు. ఏడాది వ్యవధి మాత్రమే ఉన్న ఈ ఉప ఎన్నిక కోసం టీఆర్‌ఎస్, బీజేపీ విశృంఖలంగా డబ్బును పంపిణీ చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థ పతనానికి మార్గంగా చూడాలి. కేంద్ర,రాష్ట్ర పాలకుల మధ్య ఏర్పడ్డ విభేదాలు కావచ్చు..ఇగోలు కావచ్చు..ఈ దుస్థితికి దారితీసింది. ఇలా సమస్య ఏర్పడితే విలువలు ఏ స్థాయిలో పతనమవుతాయో చెప్పడానికి మునుగోడు ఉప ఎన్నికే నిదర్శనంగా చూడాలి. మునుగోడులో గెలవడంతో తనకు తిరుగులేదని, తానే తెలంగాణకు ఇక తిరుగులేని నేత అని కేసీఆర్ భావించే ప్రమాదం కూడా ఏర్పడింది. ఓడినా ..రెండో ప్లేస్‌లో ఉన్నాం కనక తెలంగాణో ఇక తామే టీఆర్‌ఎస్‌కు ప్రధాన ప్రత్యర్థి అని చెప్పుకొంటూ బీజేపీ నాయకులు సాధారణ ఎన్నికలకు వెళ్లడానికి అవకాశం ఏర్పడింది. ఈ క్రమంలో ఎన్నికల ప్రక్రియను భ్రష్టుపట్టించినందుకు ఈ రెండు పార్టీలూ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఇంతగా డబ్బు వెచ్చించినందుకు ఇకముందు ఎన్నికల్లో దబ్బులు ఖర్చు చేయలేక విచారం వ్యక్తం చేసే రోజు కూడా రాకపోదు. సాధారణ ఎన్నికల్లో కూడా ప్రతి నియోజకవర్గంలో ఇలాగే వందలకోట్లు ఖర్చు చేయాల్సి వస్తే ఎలా అన్నది రాజకీయ పార్టీల నేతలు ఇప్పటినుంచే ఆలోచన చేయాలి. మునుగోడులో ఇచ్చినట్టు తమకు కూడా ఇవ్వాలని ఇతర నియోజకవర్గాల ఓటర్లు రేపటి ఎన్నికల్లో డిమాండ్ పెడితే రాజకీయ పార్టీలు తట్టుకోగలవా అన్నది చర్చించాలి. ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని అడ్డుకోవాల్సిన ఎన్నికల కమిషన్ అచేతనంగా మిగిలిపోవడంతో..అది ప్రేక్షక పాత్ర వహించడం ఎంతగా నష్టం జరుగు తున్నదో ఆలోచించాలి. ఎలాంటి కారణం లేకుండా దేశానికి, రాష్ట్రానికి, నియోజకవర్గానికి ఏవిధంగానూ ఉపయోగపడని మునుగోడు ఉప ఎన్నిక ఎందుకు వచ్చినట్లో రాజకీయ పార్టీలు చర్చించాలి. ఇలాంటి ప్రయోగాలు అవసరమా అన్నది కూడా చర్చించాలి. ఇకముందు ఇంలాంటి ఎన్నికల ద్వారా ఏం సందేశం ఇవ్వబోతున్నారో చెప్పాలి. ప్రధానంగా దేశ రాజకీయాలను సరైన దిశలో నడుపుతున్నామని చెబుతున్న బిజెపి నేతలు దేశానికి సంజాయిషీ ఇచ్చుకోవాలి.

**పృధ్విరాజ్ గోసుకొండ**
ఎడిటర్

# మోదీ కార్పొరేట్ ఎత్తులు మునుగోడులో చిత్తు

డబ్బుతో గెలవాలనుకున్నా ఆటలు సాగలేదు ♦ టీఆర్ఎస్ న్యాయం కోసం యుద్ధం చేసింది ♦ ప్రజలు ఆదరించి గెలిపించారు: టీఆర్ఎస్ ఎంపిలు



**హైదరాబాద్, నవంబర్ 7 (సమ సమాజం):** మోదీ కార్పొరేట్ ఎత్తులు మునుగోడులో చిత్తయ్యాయని టీఆర్ఎస్ ఎంపీలు పేర్కొన్నారు. టీఆర్ఎస్‌ను అడ్డుకునేందుకు మోదీ, అమిత్ షా మునుగోడు ఉప ఎన్నిక తెచ్చారని, బీజేపీ ఓ డ్రామా కంపెనీలా తయారైందని విమర్శించారు. రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేసి మునుగోడులో గెలవాలని చూశారని, ఓటర్లు ఆ ప్రయత్నాన్ని తిప్పికొట్టారన్నారు. టీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో ఎంపీలు వెంకటేశ్ నేత, మాలోత్ కవిత, మన్నె శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటనేశ్ నేత మాట్లాడుతూ మునుగోడు ఓటర్లు టీఆర్ఎస్‌కు, సీఎం కేసీఆర్ అండగా నిలిచారన్నారు. ఓడిపోయిన బండి సంజయ్ చిన్న పిల్లాడిలా మాట్లాడు తున్నారని, ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ న్యాయం కోసం యుద్ధం చేసిందన్నారు. బండి సంజయ్ ఓ అజ్ఞాని అని, డబ్బు పంచి గెలిచారనడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల సంఘం కేంద్రం చేతిలో ఉంటుందని బండికి తెలియదా? అని ప్రశ్నించారు.రూ.18వేల కోట్ల కాంట్రాక్టు కోసమే ఉప ఎన్నిక వచ్చిందని, రాజీనామా చేస్తేనే కాంట్రాక్టు ఇస్తామని మోదీ, అమిత్‌షా రాజగోపాల్‌ను బెదిరించారన్నారు. రాజ్యాంగ బద్ధంగానే ఇతర పార్టీ ఎమ్మెల్యేలు టీఆర్ఎస్‌లో చేరారని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తీసుకోలేదని, బీజేపీ పలు రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలను కొని ప్రభుత్వాలను మార్చిందన్నారు. బట్టేబాజ్ బీజేపీ పార్టీ ప్రభుత్వాలను మార్చేందుకు కోట్ల రూపాయాలను వెచ్చించిందని, అరుణాచల్‌ప్రదేశ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మణిపూర్, గోవా, సిక్కింలో బీజేపీ ప్రభుత్వాలను ఏర్పాటు చేసేందుకు నీతి, జాతి లేని రాజకీయాలు లేదా? అని నిలదీశారు. బండి సంజయ్ ఇప్పటికైనా జ్ఞానం పెంచుకోవాలని, బీజేపీ నేత వివేవ్ అవివేకి, సిగ్గులేని దద్దమ్మ అని మండిపడ్డారు. కేటీఆర్‌ను విమర్శించే స్థాయి ఆయనకు లేదన్నారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు ప్రయత్నించి రెడ్ హ్యాండెడ్‌గా దొరికి పోయిన దొంగల పార్టీ బీజేపీ అని, ఆ పార్టీకి తెలంగాణ లో స్థానం లేదన్నారు. బీఆర్ఎస్‌కు దేశమంతటా ఆదరణ లభిస్తోందన్నారు. మునుగోడు తీర్పు బీఆర్ఎస్ బలోపేతానికి బాటలు వేసిందన్నారు. బీజేపీ నేతలు అబద్ధాలు మాట్లాడడం తగ్గించుకోవాలని ఎంపీ మాలోత్ కవిత సూచించారు. మునుగోడులో తెలంగాణ ధర్మాన్ని ప్రజలు నిలబెట్టారని, పరీక్షా సమయంలో తెలంగాణ వైపు నిలబడ్డ మునుగోడు ఓటర్లకు పాదభివందనాలు తెలుపుతున్నానన్నారు. వేరే రాష్ట్రాల్లో బీజేపీ కూడా గెలిచింది.. అక్కడ కూడా అధికార దుర్వినియోగం చేసి గెలిచారా . అని ప్రశ్నించారు. రాజకీయాల్లో అట్టర్ ప్లాప్ నేత వివేక్ అని విమర్శించారు. ఆయనకు కేటీఆర్‌ను విమర్శించే హక్కు లేదన్నారు. హుజూరాబాద్‌కు వివేక్ డబ్బులే వెళ్లాయని, మునుగోడుకు వివేక్ డబ్బులే వెళ్లాయన్నారు. వివేక్ డబ్బు రాజకీయాలను మునుగోడు ప్రజలు తిస్కరించారని, తెలంగాణలో బీజేపీకి ఆదరణ ఉండదని ప్రజలు తేల్చారన్నారు. మతోన్మాద శక్తులకు మునుగోడు గట్టి గుణపాఠం చెప్పారన్నారు. మునుగోడు మా సీటు కాకున్నా గెలిచి చూపించామని, ఇప్పటికైనా బీజేపీ నేతలు బుద్ధి తెచ్చుకోవాలని, లేకుంటే ప్రజలు తరిమికొడుతారని హెచ్చరించారు. తెలంగాణ మోడల్ దేశానికి కావాలని మునుగోడు ప్రజలు బీఆర్ఎస్‌ను ఆశీర్వదించారని ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఉపఎన్నిక తెచ్చిన బీజేపీకి ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. ఎమ్మెల్సీ భానుప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిర పరచాలని ప్రయత్నించిన బీజేపీకి మునుగోడులో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. మునుగోడులో టీఆర్ఎస్ ఓట్ల శాతం గణనీయంగా పెరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్, మిత్రపక్షాలే గెలుస్తాయన్నారు. ఇతర రాష్ట్రాల్లో రాజకీయం చేసినట్టు బీజేపీ తెలంగాణలో చేస్తే కుదరదు అని, కారును పోలిన గుర్తులు లేక పోతే టీఆర్ఎస్ మెజారిటీ ఇంకా పెరిగేదన్నారు. తెలంగాణ అభివృద్ధికి పనికొచ్చే పనులను బీజేపీ చేసే మంచిదని, బీజేపీ మాయమాటలకు తెలంగాణలో స్థానం లేదని స్పష్టం చేశారు.

# ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాకనే తెలంగాణ అభివృద్ధి

అత్యధిక పెనషన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం

సొంత స్థలాలు ఉన్న వారికి త్వరలో 3లక్షల సాయం

అభివృద్ధి,సంక్షేమాలు దేశంలో ఎక్కడా లేవు: స్పీకర్



**నిజామాబాద్, నవంబర్ 7 (సమ సమాజం):** ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే తెలంగాణ అభివృద్ధి చెందుతోందని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలోనూ లేవన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో సైతం ఇలాంటి పథకాలు లేవన్నారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం వల్లవాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్పీకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ..బాన్సువాడ నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ సొంత ఇంటి కలను నిజం చేయడమే నా లక్ష్యం. త్వరలోనే మూడు లక్షల రూపాయల పథకం వస్తుంది. అర్హులైన వారందరికీ ఇల్లు మంజూరు చేయిస్తా. దేశంలో అత్యధిక మంది పేదలకు ఆసరా పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. వృద్దులు, వికలాంగులతో పాటుగా వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, బోదకాల బాధితులకు పెన్షన్లు అందిస్తున్నది తెలంగాణ రాష్ట్రం మాత్రమే. వేల కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతుంటే కొందమంది ఓర్వలేక విమర్శలు చేస్తున్నారు. వారికి ప్రజలే బుద్ధి చెబుతారు' అని పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బాన్సువాడ నియోజకవర్గానికి పదివేల రెండు పడకల గదుల ఇళ్ళు మంజూరు అయ్యాయి. ఇప్పటికే అయిదువేల ఇళ్ళు నిర్మాణం పూర్తయి లబ్దిదారులు గృహ ప్రవేశం చేశారు. నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలందరికి స్వంత ఇంటి కలను నిజం చేయడమే నా లక్ష్యం. త్వరలోనే మూడు లక్షల రూపాయల పథకం వస్తుంది. అర్హులైన వారందరికీ ఇల్లు మంజూరు చేయిస్తానని అన్నారు. దేశంలో అత్యధిక మంది పేదలకు ఆసరా పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ.వృద్ధులు, వికలాంగులతో పాటుగా వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, బోదకాలు బాధితులకు పెన్షన్లను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఆసరా పెన్షన్ల కోసం నెలకు రూ. 1,250 కోట్ల చొప్పున ఏడాదికి రూ. 15,000 కోట్ల ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లబ్దిదారులకు అందిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్న పెన్షన్ రూ. 2016 మరియు వికలాంగులకు ఇస్తున్న రూ. 3016 దేశంలోనే అత్యధికం. తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే వ్యవసాయ రంగానికి రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత కరంటు అందుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కాంటాలు పెట్టి ధాన్యాన్ని మద్దతు ధరతో కొంటుంది కాబట్టే మార్కెట్ లో ప్రవేటు వ్యాపారులు అధిక ధరకు వడ్లను కొనుగోలు చేస్తున్నారు.లేకపోతే తక్కువ ధరకు కొనేవారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందుతుంది. పేదింటి మహిళ వివాహానికి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ ద్వారా లక్షా నూట పదహారు రూపాయలు ఇస్తున్నారు. వేల కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతుంటే కొంతమంది ఓర్వలేక విమర్శలు చేస్తున్నారు. వారికి ప్రజలే బుద్ధి చెబుతారు. గ్రామంలో లబ్దిదారులు నూతనంగా నిర్మించుకున్న డబుల్ బెడ్ రూం ఇళ్ళను ప్రారంభించిన స్పీకర్ పోచారం మరి కొన్ని ఇళ్ళకు శంకుస్థాపన చేశారురూ. 30 లక్షలతో నూతనంగా నిర్మించే ఆంజనేయ స్వామి దేవాలయానికి శంకుస్థాపన చేశారు. దేవిధంగా ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన చేప విత్తనాన్ని స్పీకర్ పోచారం గారు గ్రామ చెరువులో విడుదల చేశారు.

# మునుగోడులో గట్టి పోటీ ఇచ్చాం

బీజేపీ నైతిక విజయం సాధించింది ● నిజమైన ఆట ఇప్పుడు మొదలైందన్నకిషన్ రెడ్డి ● నెల్లూరులో సమాచార కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి






**నెల్లూరు, నవంబర్ 7 (సమ సమాజం):** మునుగోడు ఉపఎన్నికలో టీఆర్ఎస్‌కు గట్టి పోటీ ఇచ్చామని.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ నైతిక విజయం సాధించిందని ఆయన చెప్పారు. ఉపఎన్నిక సయమంలో బీజేపీ పై తప్పుడు ప్రచారాలు చేసి.. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ పై విమర్శలు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ నుంచి డబ్బులు తెచ్చి.. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే ప్రయత్నం చేసిందని బీజేపీపై తప్పుడు ఆరోపణలు చేశారని అన్నారు. నిజమైన ఆట ఇప్పుడు మొదలైందని కిషన్ రెడ్డి చెప్పారు. వచ్చే ఎన్నికలలో కేసీఆర్ కుటుంబపాలకు వ్యతిరేకంగా పోరాడుతామని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని.. ఆరోపించారు. కేసీఆర్‌కు రోజులు దగ్గరపడ్డాయని.. టీఆర్ఎస్‌ను గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేస్తామని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇదిలావుంటే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పాత్రికేయుల పాత్ర అంత్యంత కీలకం అని .కిషన్ రెడ్డి అన్నారు. అభివృద్ధిని ప్రోత్సహించే జర్నలిజం మీద దృష్టి పెట్టాలన్నారు. నెల్లూరులో పత్రికా సమాచార కార్యాలయం వారి వార్తాలాప్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాజకీయాలకు తావులేకుండా ప్రభుత్వ పథకాలను దీని ద్వారా తెలుసుకోవచ్చని సూచన చేశారు. వివిధ ప్రభుత్వ పథకాల గురించి ప్రస్తావించిన కేంద్ర మంత్రి ప్రజాస్వామ్య నాలుగో స్థంభంగా అభివృద్ధి కార్యక్రమాల అనుసంధానకర్తలుగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఏ ప్రభుత్వమైనా ప్రజా సంక్షేమం కోసమే అభివృద్ధి పథకాలను ప్రవేశపెడుతుందని, ప్రజలకు మేలు చేసే ఉద్దేశమే అందులో ఉంటుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో చిన్నపాటి సమస్యలు ఎదురైనా పాత్రికేయుల చొరవతో వాటిని సరిదిద్దవచ్చని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.పాత్రికేయులు, పోలీసులు, రాజకీయనాయకులకు పండుగలు, సెలవులు ఉండవని, సమాజం కోసం ఎవరి స్థాయిలో వారు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తూ ఉంటారన్న ఆయన, ఈ క్రమంలో పాత్రికేయుల పాత్ర మరింత కీలకమైనదని తెలిపారు. వైద్యులు ఆరోగ్య సంరక్షణ, ఉపాధ్యాయులు విద్యాబోధన.. ఇలా ఒక్కొక్కరు తమ తమ బాధ్యతలు నిర్వహిస్తున్నా... పాత్రికేయులు మాత్రం సమాజాన్ని జాగృతం చేయటంతో పాటు, ప్రజలు - ప్రభుత్వం మధ్య వారధిగా విలక్షణమైన బాధ్యతను నెత్తిన వేసుకుని పని చేస్తారని తెలిపారు. ప్రభుత్వ పథకాల గురించి పాత్రికేయులకు తెలియజేసే సంకల్పంతో వార్తాలాప్ కార్యక్రమాన్ని నిర్వహించిన సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పత్రికా సమాచార కార్యాలయాన్ని అభినందించిన ఆయన, ప్రభుత్వ పథకాలు ఏమున్నాయి, వాటి ద్వారా ప్రజలు ఎలా లబ్ది పొందాలి, ఏయే డాక్యుమెంట్లు అవసరం, ఎవరు అర్హులు, లబ్ది పొందలేని వారికి ఇతర పథకాలు ఉన్నాయా లాంటి విషయాలను తెలియజేసేందుకు పాత్రికేయులు చొరవ తీసుకోవాలని సూచించారు. విమర్శించడం ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమన్న ఆయన, తెలుసుకుని విమర్శించాలి, మంచి కార్యక్రమాలను అభినందించాలని సూచించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమ విజయంలో ప్రజలు, పాత్రికేయులు పోషించిన పాత్రను ఈ సందర్భంగా ప్రస్తావించిన కేంద్ర మంత్రి, అందరూ కలిసి సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ప్రచురిస్తున్న పక్షపత్రిక న్యూ ఇండియా సమాచార్ గురించి కిషన్ రెడ్డి ప్రస్తావించారు. రాజకీయాలకు తావు లేకుండా కేంద్ర ప్రభుత్వ పథకాల వివరాలన్నింటికీ ఈ పత్రిక తెలియజేస్తుందని, ఇందులో సమాచారం తెలుసుకోవచ్చని, విమర్శించడానికి కూడా ఈ పుస్తకం పనికొస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విలేకర్లు మరింత జాగృతమై ఉండాలని, అక్కడి ప్రజలకు ప్రభుత్వ పథకాల వివరాల గురించి తెలియజేసి, వారి వెనుక అండగా నిలబడాలని, ఇది పాత్రికేయులే గాక, ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి సురక్ష యోజన, ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, స్వచ్ఛభారత్, పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం, మిషన్ ఇంద్రధనుష్, ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన్, సాయిల్ హెల్త్ కార్డ్, ప్రధానమంత్రి ఉజ్జ్వల్ యోజన వంటి పథకాల గురించి ప్రస్తావించిన ఆయన, రాజకీయలు, పార్టీలు, సిద్ధాంతాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందేందుకు ప్రతి ఒక్కరి చొరవ అవసరమని పేర్కొన్నారు. ఈ దిశగా అభివృద్ధిని ప్రోత్సహించే పాత్రికేయానికి పెద్ద పీట వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు వాకాటి నారాయణ రెడ్డి, శిక్షణా ఐ.ఎ.ఎస్. అధికారి కుమారి విద్యాధరి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్ సహా నెల్లూరుకు చెందిన పలువురు అధికారులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# నేడు పాక్షిక చంద్ర గ్రహణం

మూతపడనున్న శ్రీవారి ఆలయం

విజయవాడ దుర్గమ్మ ఆలయం కూడా మూసివేత



**తిరుమల, నవంబర్ 7 (సమ సమాజం):** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారి క్షేత్రం మరోసారి మంగళవారం నాడు మూతపడనుంది. మంగళవారం చంద్రగ్రహణం సంభవించనుండటంతో ఆలయాన్ని సుమారు 11 గంటలపాటు మూసివేయనున్నారు. ఉదయం 8.40 నుంచి రాత్రి 7.20 గంటల వరకు శ్రీవారి ఆలయ తలుపులు మూసివేయనున్నారు. మంగళవారం మధ్యాహ్నం 2.39 నుంచి సాయంత్రం 6.27 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది. ఇటీవలే పాక్షిక సూర్యగ్రహణం కారణంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని మూసివేసిన విషయం తెలిసిందే. చంద్రగ్రహణం కారణంగా వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఇందులోభాగంగా నేడు ఎలాంటి సిఫారసు లేఖలు స్వీకరించబోమని స్పష్టం చేసింది. బ్రేక్‌దర్శనాలు, ఆర్జితసేవలు, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను కూడా రద్దు చేసింది. రాత్రి 7.30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి.. శుద్ధి చేసిన తర్వాత వైకుంఠం-2 క్యూకాంప్లెక్స్ ద్వారా భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు.చంద్రగ్రహణం కారణంగా మంగలవారం ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయం మూసివేయ నున్నారు. ఉదయం ఎనిమిది గంటలకు అమ్మవారి ఆలయం తలుపులు మూసివేయనున్న అర్చకులు... సాయంత్రం ఏడు గంటలకు ఆలయం తలుపులు తెరవనున్నారు. రేపు ఉదయం సుప్రభాత సేవ , ఖడ్గమాలార్చిన,గణపతి హోమము, నవగ్రహ శాంతి హోమము,రుద్ర హోమం యధావిధిగా నిర్వహించ నున్నారు. చంద్రగ్రహణం కారణంగా అర్జిత సేవలను రద్దు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. బుధవారం యధావిధిగా, దర్శనాలు అర్జిత సేవలు కొనసాగనున్నాయి. మంగళవారం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ఇతర ప్రాంతాల్లో కూడా అన్నప్రసాద వితరణ ఉండదు. గ్రహణం పూర్తయిన తర్వాత రాత్రి 8.30 గంటల నుండి భక్తులకు అన్నప్రసాద వితరణ ప్రారంభమవుతుంది. శ్రీవారి భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకారించాలని టీటీడీ అధికారులు సూచించారు. శ్రీవారి ఆలయంతో పాటు యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవ స్థానం, వేములవాడలోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం, సింహాచలం అప్పన్న స్వామి గుడి కూడా నేడు మూతపడనున్నాయి.

# గంప గోవర్ధన్‌ను పరామర్శించిన కెటిఆర్



**కామారెడ్డి, నవంబర్ 7 (సమ సమాజం):** ప్రభుత్వ విప్, కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌ను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పరామర్శించారు. గంప గోవర్ధన్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ నెల 3న గురువారం గంప గోవర్ధన్ మాతృమూర్తి రాజమ్మ అనారోగ్యంతో మరణించారు. హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. కామారెడ్డి జిల్లా, బిక్కనూరు మండలంలోని గంప స్వగ్రామం బస్వాపూర్‌లో ఆమె అంత్యక్రియలు నిర్వహించారు.ఈ క్రమంలో మంత్రి కేటీఆర్ గంప గోవర్ధన్ నివాసానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ వెంట మరో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, టెస్కాబ్ చైర్మన్ రవీందర్రావు, ఎమ్మెల్సీ వీజీ గౌడ్ తదితరులు ఉన్నారు.

# మునుగోడులో సత్తా చాటాం

కమ్యూనిస్టుల అండతోనే గెలిచారు: ఈటెల



**హైదరాబాద్, నవంబర్ 7 (సమ సమాజం):** కాంగ్రెస్ కంచుకోట అయిన మునుగోడు నియోజకవర్గంలో బీజేపీ సత్తా చాటిందని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ బీజేపీని ఆదరించిన మునుగోడు ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. ఈ ఎన్నికలో టీఆర్ఎస్‌కు చావుతప్పి కన్నులొట్టబోయినట్లయిందన్నారు. ఎన్నికల వేళ ఎంతో కసితో తమపై దాడులు చేశారని, ప్రజల మధ్య చిచ్చు పెట్టే పార్టీలని.. గతంలో తమపై సీఎం కేసీఆర్ విమర్శలు చేశారన్నారు. 35 వేల గొల్ల కురుమల ఓట్ల కోసం.. బ్యాంకు ఖాతాల్లో ముఖ్యమంత్రి డబ్బులు వేశారని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఎన్నికల వేళ గెలుపు కోసం సీఎం కేసీఆర్ ఎంతకైనా దిగజారుతారని ఎమ్మెల్యే ఈటల విమర్శించారు. హుజూరాబాద్‌లో తనను ఓడించాలని కుట్రలు చేశారన్నారు. డబ్బుతో ప్రలోభ పెట్టబోయామని బీజేపీపై ఆరోపణలు చేశారని, ఎనిమిదేళ్లుగా కమ్యూనిస్టులకు కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని, ఇప్పుడు ఓటమి భయంతోనే వారిని మచ్చిక చేసుకున్నారని ఈటల రాజేందర్ విమర్శించారు.

# కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు



(మొదటి పేజీ తరువాయి) (యూజీసీ)కి కూడా లేఖ రాశారు. యూనివర్సిటీల ఉద్యోగ ఖాళీలను కామన్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా భర్తీ చేయడం చెల్లుబాటు అవుతుందా ? కాదా ? అనే దానిపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) అభిప్రాయాన్ని కూడా గవర్నర్ కోరారు. వాస్తవానికి కామన్ రిక్రూట్మెంట్ బోర్డు ఏర్పాటు బిల్లును వర్షాకాల సమావేశాల సందర్భంగా సెప్టెంబరు 13నే రాష్ట్ర శాసనసభ, శాసనమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. ఆ తర్వాత దాన్ని అసెంబ్లీ సచివాలయం నుంచి గవర్నర్ ఆమోదానికి పంపారు. సాధారణంగానైతే ఉభయసభలు ఆమోదించిన బిల్లులపై గవర్నర్ వారంలోగా సంతకం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతారు. అనంతరం న్యాయశాఖ గెజిట్లు విడుదల చేయగానే ఆ బిల్లులు అమల్లోకి వస్తాయి. యూజీసీకి కూడా గవర్నర్ తమిళిసై లేఖ రాసారు. కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా రిక్రూట్‌మెంట్ల చెల్లుబాటుపై అభిప్రాయం ఆమె కోరారు. ఉద్యోగాల భర్తీని ప్రభుత్వం పట్టించుకోవట్లేదని గవర్నర్ తమిళిసై లేఖలో పేర్కొంది.

# 11న విశాఖ పర్యటనకు ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి) చెప్పారు. విశాఖపట్నంలో ఈ నెల 11 ప్రధాని మోదీ పర్యటించనున్నారు. స్టీల్‌ప్లాంట్‌లో కేంద్ర ప్రభుత్వం తన వాటాను ఉపసంహరించుకోవాలన్న ప్రణాళికపై వైజాగ్ స్టీల్ ఎ÷-లాంట్ పోరాట సమితి (వీఎస్‌పీపీఎస్) నిరసన తెలుపనున్నది. మోదీ విశాఖకు వచ్చిన రోజు దాదాపు 10 వేల మంది ఉద్యోగులు మూకుమ్మడిగా విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేయాలని నిర్ణయించింది. నవంబర్ 9న గుర్రంపాలెం నుంచి ద్వారకానగర్‌లోని జీవీఎంసీ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహం వరకు 1,000 మందితో బైక్ ర్యాలీ చేపట్టాలని ఎ÷-లాన్ చేస్తున్నారు. వీఎస్‌పీ ప్రైవేటీకరణతో తామెంత ఇబ్బందిపడతామన్నది ప్రధానికి చేరేలా తమ నిరసనలు ఉంటాయని వీఎస్‌పీపీఎస్ నేతలు చెప్పారు. గత ఏడాది ఫిబ్రవరి 3 న ప్రారంభమైన వీఎస్‌పీ పోరాట సమితి ఆందోళనలు ఇవాళ్టికి 635 రోజులకు చేరుకున్నాయి. స్టీల్ ప్లాంట్‌పై కేంద్రం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా తమ ఆందోళనను ప్రదర్శిస్తానమి సమితి కన్వీనర్ అయోధ్యరామ్ తెలిపారు. ఇప్పటికే నగరంలోని 10 వేల పాయింట్లలో 'మోదీ జీ స్టాప్ వైజాగ్ స్టీల్ ప్లాంట్ సేల్' పోస్టర్లు అతికించినట్లు చెప్పారు. ప్రధాని పాల్గొనే బహిరంగ సభకు ఎలాంటి అవాంతరాలు కల్పించమని స్పష్టం చేశారు. ప్రధానిని కలిసి విన్నవించేందుకు వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డితో పాటు పలువురు బీజేపీ నాయకులకు విన్నవించినట్లు అయోధ్యరామ్ తెలిపారు.

# ప్రజలంతా కెసిఆర్ వెంటే ఉన్నారు



(మొదటి పేజీ తరువాయి) ఇచ్చిన తీర్పు ఇందుకు నిదర్శనమని అన్నారు. మునుగోడులో టీఆర్ఎస్ పార్టీని గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. నల్గొండలో హ్యాట్రిక్ సాధించామని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఏ ఎన్నిక జరిగినా ప్రజలంతా టీఆర్ఎస్ వైపే అని కవిత స్పష్టం చేశారు. కార్తీక సోమవారం సందర్భంగా నిజామాబాద్ నగరంలోని నీలకంఠేశ్వర ఆలయంలో కుటుంబీకులతో కలిసి ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మునుగోడులో టిఆర్ఎస్‌ను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ని రోజులు అవాకులు చవాకులు చేసిన బీజేపీ నేతలకు మునుగోడు ప్రజలు సరైన సమాధానం ఇచ్చారన్నారు. నల్లగొండలో హ్యాట్రిక్ సాధించామని, ఇక తెలంగాణలో ఏ ఎన్నిక జరిగిన ప్రజలంతా టీఆర్ఎస్ వైపే ఉంటారనే విశ్వాసం తనకు ఉందని చెప్పారు.ప్రతి ఏడు లాగానే ఈసారి కూడా కార్తీక పౌర్ణమి సందర్భంగా నీలకంటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామని వెల్లడించారు. ఎంతో మహిమగల నీలకంటేశ్వరున్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# మునుగోడు ఓటమితో రేవంత్‌కు కొత్త చిక్కులు

(మొదటి పేజీ తరువాయి) చేయడానికి పనికి వస్తుంది. కాంగ్రెస్‌లో రేవంత్ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్న వారు ఒకటి రెండు రోజుల్లో ఈ వాదనతో మళ్లీ తమ విమర్శలకు పదను పెట్టే ప్రయత్నం చేస్తారు. ఇప్పుడు తెలంగానలో రాహుల్ పాదయాత్ర జరుగుతోంది. యాత్ర ముగిసి మహారాష్ట్రలో చేరుతుంది. ఈ క్రమంలో యాత్ర జరుగుతున్న దానికి పెద్దగా ప్రచారం కల్పించుకోలేక పోయారు. అలాగే జోడోయాత్ర తెలంగాణలో సాగుతున్న సమయంలోనే ఉప ఎన్నిక జరిగినా కాంగ్రెస్ కనీసం డిపాజిట్ కూడా దక్కించుకోలేదు. మూడో స్థానంలో నిలిచినా ఓట్లు గణనీయంగా తగ్గాయి. కాంగ్రెస్ ఓటు బ్యాంక్ అన్నది లేకుండా పోయింది. దీనికితోడు ఉన్న ఒక్క సీటు కూడా పోవడంతో ఇక ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్‌కు స్థానం లేకుండా పోయింది. ఈ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రజాకర్షక నాయకుడు లేకుండా పోయాడనే చెప్పాలి. దివంతగ వైఎస్ లాగా పార్టీని ముందుకు నడిపే నేత ఎవరైనా వస్తారా అన్నది కూడా అనుమానమే. కొద్దో గొప్పో ప్రజాకర్షణ, వాగ్ధాటి ఉన్న రేవంత్ రెడ్డికి టీపీసీసీ అధ్యక్ష పదవి అప్పగించినా.. పార్టీ ఎక్కడా బలపడడం లేదు. హుజూరాబాద్, మునుగోడులను పోగొట్టుకున్నాక ఇక రేవంత్‌కు కూడా పార్టీలో విమర్శలు తప్పవు. పార్టీకి పునరుజ్జీవం అందించే బాధ్యతను అధిష్ఠానం రేవంత్‌రెడ్డికి అప్పగించింది. దీనికితగ్గట్లే.. వరుస ఓటములతో డీలా పడిన శ్రేణులను రేవంత్ తన వాగ్ధాటితో ఉత్తేజం చేశారు. రాష్ట్ర స్థాయి అంశాలపై అధికార టీఆర్ఎస్, సీఎం కేసీఆర్ మీద ఎదురుదాడికి దిగుతూ, జిల్లాల్లో పర్యటనలు చేస్తూ, పార్టీ పుంజుకునేలా చేశారు. బలమైన నాయకుడు వచ్చాడని క్యాడర్ భావిస్తూ.. పూర్తిగా రేవంత్ వెంట నడుస్తున్న తరుణంలో.. సీనియర్ల సహాయ నిరాకరణ కాంగ్రెస్‌ను దెబ్బతీస్తోంది. తాజాగా మునుగోడుతో మళ్లీ డీలాపడాల్సిన స్థితి వచ్చింది. రేవంత్ అన్ని అస్త్రాలను ఉపయోగిస్తూ.. కేడర్‌ను కదిలిస్తూ శక్తిమేర పోరాడుతున్నా.. అంతర్గత కలహాలు పార్టీని వెనక్కి లాగుతున్నాయి. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జగ్గారెడ్డి ఇలా పలువురు పార్టీలో శల్య సారథ్యం చేస్తూనే ఉన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు మరో పదినెలల సమయమే ఉన్న నేపథ్యంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ బలం పుంజుకోవడం కష్టమే. రేవంత్ విస్తృత ప్రచారం చేసినా, స్రవంతిని గెలిపిం చాలని మునుగోడు మహిళలను కోరినా మునుగోడులో కాంగ్రెస్‌ను ప్రధాన పోటీదారుగా నిలపలేక పోయాయి. ఇక్కడ బీజేపీ ఓటమిపాలైనా కేవలం పది వేల ఓట్ల తేడాతో రెండో స్థానంలో నిలవడం కాంగ్రెస్‌కు కొత్త చిక్కులు తెచ్చి పెడుతోంది. నియోజకవర్గం ఏదైనా ..అధికార పార్టీని ఢీ కొట్టగలిగే బలమైన నేతను పార్టీలోకి తీసుకుంటే అక్కడి కాంగ్రెస్ ఓటర్లూ బీజేపీకి బదిలీ అయ్యే అవకాశం ఉందని హుజూరాబాద్, మునుగోడు నిరూపించాయి. ఇదే ఫార్ములాను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు బీజేపీ పూనుకుంటే కాంగ్రెస్ పెద్ద సవాల్‌నే ఎదుర్కొనాల్సి వస్తుందని చెబుతున్నారు. ప్రత్యామ్నాయ రేసులో బీజేపీ దూసుకు వస్తున్న పరిస్థితుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి కఠిన కాలం ఎదురవనుంది. బలమైన ప్రత్యర్థులుగగా టిఆర్ఎస్, బిజెపిలు అవతరించాయని చెప్పకతప్పదు. పైగా కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో లేదు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నాటికి.. కర్ణాటక మినహా ఆ పార్టీ అధికారంలోకి వస్తుందని కొంచెమైనా ఆశతో చెప్పగల రాష్ట్రాలు లేవు. దీన్ని దృష్టిలో పెట్టుకుంటే స్థానిక సమస్యలపై ఉద్యమాలు, వర్గ విభేదాలు వీడి టీఆర్ఎస్ ప్రభుత్వం పై ఉమ్మడిగా పోరాడేలా శ్రేణులను ముందుకు నడపాల్సిన బాధ్యత రేవంత్‌పై ఉంది. అధికార టిఆర్ఎస్‌కు తానే ప్రత్యామ్నాయం అని చెప్పుకున్న కాంగ్రెస్‌కు మునుగోడు ఫలితం తరవాత బీజేపీ ప్రత్యామ్నాయంగా అవతరించింది. ఈ రెండు పార్టీలు ఒక్కటే అని చెప్పడం ద్వారా కాంగ్రెస్ ఇక ప్రజల మద్దతు పొందలేదు. రాష్ట్రంలో రెండు పార్టీలే ప్రధానంగా ఉండి.. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వ వ్యతిరేకతే ప్రధానంగా ఆ పార్టీని గెలిపిస్తూ ఉండేది. ఇప్పుడు బీజేపీ కూడా తెరపైకి వచ్చినందున కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తన విధానాలు మార్చుకుని ముందుకు సాగాల్సి ఉంటుంది. హుజూరాబాద్, మునుగోడుల్లో బీజేపీ సంప్రదాయ ఓటింగ్.. కాంగ్రెస్ ఓటు బ్యాంకుతో పోలిస్తే చాలా తక్కువ. అయితే ఈ రెండు ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులే టీఆర్ఎస్‌కు ప్రధాన పోటీ దారులుగా నిలవడంతో కాంగ్రెస్ ఓటు బ్యాంకూ భారీగా బీజేపీకి బదిలీ అయిందన్న ప్రచారం సాగుతోంది. వాస్తవానికి మెజార్టీ డీసీసీ అధ్యక్షులు, పార్టీ నేతల ఆమోదంతో రేవంత్ టీపీసీసీ అధ్యక్షుడ య్యారు. ఆయన ఏ సభకు వెళ్లినా కార్యకర్తల నుంచి పెద్దఎత్తున స్పందన వస్తోంది. అయితే కార్యకర్తలు కాబోయే సీఎం అంటూ నినాదాలు ఇస్తుండడంతో సీనియర్ నేతల్లో అసంతృప్తి, అసమ్మతి రాజుకుంది. సీనియర్లు వీహెచ్, ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహా పలువురు రేవంత్‌పై బాహాటంగానే విమర్శలూ చేశారు. అభ్యంతరాలను అంతర్గత సమావేశాల్లో చెప్పాలని, మీడియా ముందు మాట్లాడవద్దంటూ అధిష్ఠానం హెచ్చరించడంతో.. అసంతృప్త నేతలు కొంత తగ్గారు. నేతల మధ్య ఐక్యత లేకపోవడమనే సంస్కృతి, ఉప ఎన్నికల్లో ఓటముల పరంపర సహా పార్టీలో మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎదుర్కొన్న అసంతృప్తులు, అసమ్మతులే రేవంత్‌రెడ్డీ ఎదుర్కొంటున్నారు. రేవంత్ వచ్చాక.. హుజూరాబాద్, మునుగోడుల్లో పార్టీ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. దీంతో అధ్యక్షుడు మారినా.. పార్టీ గతి మారలేదన్న విమర్శలుకాంగ్రెస్ వర్గాల నుంచే వ్యక్తమవుతోంది.

# అత్యాచారం కేసులో సుప్రీం కీలక తీర్పు

(మొదటి పేజీ తరువాయి) పరికరాలు, మట్టి కుండలతో విచక్షణారహితంగా దాడిచేసి చంపినట్లు అప్పట్లో దర్యాప్తులో గుర్తించారు. ఈ కేసును 2014 ఫిబ్రవరిలో ఢిల్లీలోని ఓ కోర్టు విచారించింది. ఆ బాలికను కిడ్నాప్ చేసి హత్యాచారానికి పాల్పడ్డారనే అభియోగాలను ఎదుర్కొన్న రవి కుమార్, రాహుల్, వినోద్ అనే ముగ్గురిని దోషులుగా గుర్తించింది. వారికి మరణ శిక్షను విధిస్తూ 2014 ఆగస్టు 26న తీర్పు ఇచ్చింది. అయితే ముగ్గురు వ్యక్తులు ఈ తీర్పును అదే ఏడాది ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేశారు. ఢిల్లీ హైకోర్టు కూడా స్థానిక కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ.. ముగ్గురు దోషులను జనారణ్యంలో తిరుగుతున్న ప్రమాదకర జంతువులుగా అభివర్ణించింది.అనంతరం ముగ్గురు దోషులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. చివరకు ఈ ఏడాదిఏప్రిల్ లో ముగ్గురు దోషుల పిటిషన్ ను పరిశీలించిన సుప్రీంకోర్టు.. మరణశిక్ష విధిస్తూ గతంలో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును రిజర్వ్‌లో ఉంచుతున్నట్లు ప్రకటించింది. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ యూయూ లలిత్, జస్టిస్ ఎస్.రవీంద్ర భట్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం ఇవాళ ఢిల్లీ హైకోర్టు తీర్పును రద్దు చేసి, ముగ్గురిని నిర్దోషులుగా ప్రకటించింది. ముగ్గురికి ఎటువంటి నేర చరిత్ర లేదని.. కుటుంబ నేపథ్యం కూడా చాలా బాగుందని.. ఈ అంశాల దృష్ట్యా శిక్షను తగ్గించాలని నిందితుల తరఫు న్యాయవాది వాదించారు. ఈ వాదనల ఆధారంగానే సుప్రీంకోర్టు వారిని నిర్దోషులుగా ప్రకటించినట్లు తెలుస్తోంది. అయితే ఈ తీర్పుపై బాధిత యువతి తల్లిదండ్రులు పెదవి విరిచారు. తమ న్యాయపోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మేం ఇక్కడికి న్యాయం కోసం వచ్చాం. ఇది చాలా గుడ్డి తీర్పు అని వ్యాఖ్యానించారు.

# నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా

(మొదటి పేజీ తరువాయి) షోకాజ్ నోటీసుకు రెండు రోజుల క్రితమే రిప్లై ఇచ్చానని తెలిపారు. తారిక్ అన్వర్ అందుబాటులో లేరని చెప్పారు. ప్రస్తుతానికి తన నియోజకవర్గ పనుల కోసం తిరుగుతున్నానని చెప్పారు. షోకాజ్ నోటీసు ఇచ్చినప్పుడు పాదయాత్రలో ఎలా పాల్గొంటానని ఆయన ప్రశ్నించారు. క్లీన్ చీట్ వచ్చాకే జోడో యాత్రలో పాల్గొంటానని వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి, మునుగోడు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేతిలో పరాజయం పాలయ్యారు. టీఆర్ఎస్ అభ్యర్థికి కేవలం పదివేల మెజార్టీయే వచ్చింది. తన సోదరుడి కోసం కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరోక్షంగా సహకరించారని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతిని పట్టించుకోలేదని, హస్తం పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ కారణంగానే మునుగోడు ఉప ఎన్నిక ప్రచారానికి కూడా వెంకట్ రెడ్డి దూరంగా ఉన్నారని ఆరోపణలు వచ్చాయి. మునుగోడు ఫలితాల్లో స్రవంతికి డిపాజిట్లు కూడా దక్కలేదు. వెంకట్‌రెడ్డి పరోక్షంగా తన సోదరుడు రాజగోపాల్ రెడ్డిని గెలిపించుకునేందుకే స్రవంతికి అనుకూలంగా ప్రచారం చేయలేదని విమర్శలు వెల్లువెత్తాయి. ఇదే కారణంతో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వెంకట్‌రెడ్డికి నోటీసులు జారీ చేసింది. తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని వెంకట్‌రెడ్డి చెబుతున్నారు కానీ ఆయనపై నేడో రేపో వేటు పడే అవకాశం కూడా ఉంది. తమ్ముడి తరహాలోనే వెంకట్‌రెడ్డి కూడా బీజేపీలో చేరతారనే ప్రచారం జరిగింది. అయితే దీన్ని ఆయన ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతున్నారు. మరో రెండు మూడు రోజుల్లో వెంకట్‌రెడ్డిపై కాంగ్రెస్ అధిష్టానం సీరియస్ యాక్షన్ తీసుకునే అవకాశం ఉంది.

# కెటిఆర్ ఆరోపణలు అవాస్తవం

(మొదటి పేజీ తరువాయి) సాగిన అవినీతి, అక్రమాలను త్వరలోనే తాము బయటపెడుతామని చెప్పారు. దుబ్బాక, హుజూరాబాద్, జీహెచ్ఎంసీ ఎలక్షన్స్ తర్వాత బీజేపీ గ్రాఫ్ మరింత పెరుగుతోందని చెప్పారు. తనపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు పటాన్ చెరులో ఉన్న తమ ఫ్యాక్టరీని మూసివేయించారని చెప్పారు. బీజేపీ అంటే భయంతోనే కేసీఆర్, కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు తమపై ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి తాను డబ్బులు ఇచ్చానని కేటీఆర్ ఆరోపించడాన్ని తప్పుపట్టారు. జమునా హచరీస్ పైనా కేటీఆర్ లేనిపోని ఆరోపణలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుజరాత్ నుంచి తనకు రెండున్నర కోట్లు వచ్చాయని కేటీఆర్ చేసిన ఆరోపణలపై రాష్ట్ర పోలీసులతోనూ విచారణ చేయించుకోవచ్చని టీఆర్ఎస్ ప్రభుత్వానికి వివేక్ వెంకటస్వామి సవాల్ విసిరారు. ఫస్ట్రేషన్ లో కేటీఆర్ తమపై లేనిపోని ఆరోపణలు చేశారని మండిపడ్డారు. మంత్రి కేటీఆర్ ఫెయిల్యూర్ లీడర్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికలో నైతిక విజయం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిదే అని జీ.వివేక్ వెంకటస్వామి అన్నారు. కమ్యూనిస్టు పార్టీలతో పొత్తు పెట్టుకోవడం వల్ల, పోలీసుల సహకారంతో టీఆర్ఎస్ గెలిచిందన్నారు. పోలింగ్ రోజు కూడా ఇతర నియోజకవర్గాలకు చెందిన టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మునుగోడులోనే తిష్టవేసి, విచ్చలవిడిగా ఓటర్లకు డబ్బులు పంచిపెట్టారని ఆరోపించారు. మునుగోడులో టీఆర్ఎస్ గెలుపును కేటీఆర్ గొప్పగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రలోభాలతోనే ఉప ఎన్నికలో టీఆర్ఎస్ గెలిచిందన్నారు. ఉప ఎన్నిక సందర్భంగా పోలీసులను తమకు ఇష్టం వచ్చినట్లు టీఆర్ఎస్ నాయకులు వాడుకున్నారని చెప్పారు. కమ్యూనిస్టుల ఓట్లు, పోలీసుల సపోర్టు లేకపోతే ఉప ఎన్నికలో టీఆర్ఎస్ గెలిచేది కాదన్నారు. తమ పార్టీ నాయకులు ప్రచారం చేసుకోనివ్వకుండా బీజేపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారని వివేక్ వెంకటస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలందరూ మునుగోడులోనే తిష్టవేసి, క్యాంపెయిన్ చేశారని చెప్పారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారని మండిపడ్డారు. ఉపఎన్నికలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆరోపించారు. కేటీఆర్ ను ముఖ్యమంత్రిని చేస్తే టీఆర్ఎస్ మనుగడ లేకుండాపోతుందనే ఉద్దేశంతోనే కేసీఆర్ చేయలేదని, ఒకవేళ సీఎంగా కేటీఆర్ ను చేసి ఉంటే మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ ఓడిపోయేదన్నారు. రాష్ట్రంలో బీజేపీ పుంజుకుంటోందని వివేక్ వెంకటస్వామి చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో 65 నుంచి 70 సీట్లను బీజేపీ గెలిచే అవకాశం ఉందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమన్నారు.

# యాదాద్రిలో కార్తీక శోభ

(మొదటి పేజీ తరువాయి) మంగళవారం ఉదయం 8.15 నుంచి రాత్రి 8 వరకు మూసివేయనున్నారు. రాత్రి 8.గంటలకు ఆలయాన్ని తీసి సంప్రోక్షణ, ప్రాయశ్చిత్త హోమం, నవకలశాభిషేకం, ఆరాధన, అర్చన, నివేదన చేపడతారు. రాత్రి 10 గంటలకు శయనోత్సవం నిర్వహించి, ద్వార బంధనం చేస్తారు. చంద్రగ్రహణం సందర్భంగా యాదాద్రీశుడి ఆలయంలో భక్తులచే జరిపించే వివిధ సేవలతో పాటు శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు, వాహన పూజలు రద్దు చేసారు.

# తెలంగాణ సమస్యలను పట్టించుకోని పాలకులు

విద్యా, వైద్య రంగాలు మరీ అధ్వాన్నం
రాష్ట్రంలో ఏ ఒక్క రైతూ సంతోషంగా లేడు
ప్రజల గొంతు నొక్కేస్తున్నా..అది ఆగదు
తెలంగాణను వీడడం బాధగా ఉంది
ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తలు బాగా పనిచేస్తున్నారు
కామారెడ్డి జిల్లాలో జోడోగర్జన యాత్రలో రాహుల్
మోడీ, కెసిఆర్‌లు ఒక్కటే అని వ్యాఖ్యలు

**కామారెడ్డి,న నవంబర్ 7 (సమ సమాజం):** తెలంగాణలో సమస్యలు అనేకం ఉన్నా పట్టించుకునే స్థితిలో పాలకులు లేరని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ అన్నారు. ప్రధానంగా వైద్యరంగంలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. తెలంగాణలో జోడోయాత్ర ముగిసిన సందర్భంగా కామారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసిన సభలో రాహుల్ మాట్లాడారు. రాష్ట్రాన్ని విడిచి వెళ్లడం బాధగా ఉందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. రాష్ట్రంలో కార్యకర్తలు అద్భుతంగా పనిచేస్తున్నారన్న ఆయన... దెబ్బలు తాకినా, అనారోగ్యానికి గురైన పట్టుదలతో వారు పనిచేయడం భావోద్వేగానికి గురైనట్లుగా రాహుల్ వెల్లడించారు. దీన్ని మీడియాలో చూపించినా, చూపించకపోయినా తన కళ్లతో చూస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో తనని కలిసిన ఏ ఒక్క రైతు కూడా సంతోషంగా లేడన్నారు. తెలంగాణ గళాన్ని ఒక చోట నొక్కేస్తే ఇంకో ప్రాంతం నుంచి వినిపిస్తుందని దానిని ఎవ్వరూ అణచివెయ్యలేరన్నారు. ఇక్కడ చేసిన పాదయాత్రను ఎప్పటికీ మరిచిపోనని రాహుల్ తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు అద్భుతంగా పనిచేస్తున్నారని కొనియడారు. తెలంగాణలో ఏ ఒక్కరైతు సంతోషంగా లేదని తెలిపారు. రాష్ట్రంలో విద్య, వైద్యం దయనీయ పరిస్థితిలో ఉందని, మీ భూములపై టీఆర్ఎస్ ప్రభుత్వం పెత్తనం చేస్తోందని దుయ్యబట్టారు. మీ హక్కుల్ని రాష్ట్ర ప్రభుత్వం హరిస్తోందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ పరిస్థితిని మారుస్తామని రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. తెలంగాణలో విద్యావ్యవస్థను టీఆర్ఎస్ ప్రభుత్వం అమ్మేసిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. కేసీఆర్, మోడీ కలిసి పనిచేస్తున్నారన్న రాహుల్... పార్లమెంట్ లో మోడీ తీసుకువచ్చిన ప్రతి బిల్లుకు కేసీఆర్ మద్దతు ఇస్తాడన్నారు. వీరిద్దరూ ఒక్కటేనని ఈ విషయాన్ని ప్రజలు ఎప్పుడు మరిచిపోవద్దన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతులకు రుణమాఫీ చేస్తామని, అన్నీ పంటాలకు మంచి మద్దతు ధరను ప్రకటిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. రైతు రుణాలన్నీ మాఫీ చేస్తాం.. గిట్టుబాటు ధర ఇస్తామని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ప్రకటించారు. ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు తెలుసుకునేందుకు



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ముగింపులో భాగంగా కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం మేనూర్‌లో భారత్ జోడో గర్జన పేరుతో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ తెలంగాణ లో తాను చాలా మందితో మాట్లాడానని, మన కార్యకర్తలు ఎలా పనిచేస్తున్నారో చూస్తున్నానని తెలిపారు. రాహుల్ పాదయాత్ర మద్నూర్ మండలం మేనూరు వద్ద భారీ బహిరంగ సభతో ముగియనుంది. అనంతరం మహారాష్ట్రలోని దెగ్లూర్‌లో రాహుల్ పాదయాత్ర ప్రవేశిస్తుంది. అంతకుముందు మునుగోడులో మోడీ, కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. డబ్బు, మద్యం, అధికార దుర్వినియోగంతో ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసేలా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని..కేసీఆర్ పాలనకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. మేధావులు, ఉద్యమకారులు కేసీఆర్‌కు ఎందుకు లొంగిపోయారని ప్రశ్నించారు. అమరుల త్యాగాలను మరిచిపోవొద్దని..అమరుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత పాలకుల మీద లేదా అని ప్రశ్నించారు. రైతులు కష్టపడి పండించిన పంటను కొనలేని ప్రభుత్వాలు ఉంటే ఎంత.. పోతే ఎంత అని రేవంత్ విమర్శించారు. పండించిన పంటను కొనని ప్రభుత్వాలకు రైతులు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మోడీ పాలనలో దేశం ప్రమాదాల వైపు వెళ్తుందని..వీటిని చూడలేక రాహుల్ పాదయాత్రతో కదంతొక్కారని చెప్పారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన రాహుల్ గాంధీ కుటుంబం అవినీతికి పాల్పడుందా అని ప్రశ్నించారు. గాంధీ కుటుంబం మీద అవినీతి ఆరోపణలు చేస్తే పురుగుల పడిపోతారని మండిపడ్డారు. రాష్ట్రంలో 16 రోజుల పాటు అలుపెరగకుండా పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలకు రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుని నిలబడ్డారని చెప్పారు. ఈ పాదయాత్రలో లక్షలాది మంది ప్రజలు తమ సమస్యలను రాహుల్ కు చెప్పుకున్నారన్నారు. రాహుల్ పాదయాత్రలో పాల్గొనడం తన అదృష్టమని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ చిన్నాభిన్నం చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. అన్నివర్గాలను టీఆర్ఎస్, బీజేపీ మోసం చేశాయన్నారు. దేశాన్ని అంతమొందించేందుకే మోదీ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. గాంధీ కుటుంబంపై ఆరోపణలు చేసేవారు పురుగులు పట్టిపోతారని మండిపడ్డారు. గాంధీ కుటుంబంపై ఆరోపణలు చేసినవారిని చెప్పుతో కొట్టాలన్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబం అవినీతికి పాల్పడుతుందా అని ప్రశ్నించారు. రాహుల్ ప్రధాని అయితే దేశంలో సమస్యలు తగ్గుతాయన్నారని వ్యాఖ్యానించారు.

# బిజెపి, టిఆర్ఎస్ కోట్లు గుమ్మరించాయి

(మొదటి పేజీ తరువాయి) **నల్గొండ, నవంబర్ 7 (సమ సమాజం):** టీఆర్ఎస్ అధికార దుర్వినియోగంతో పాటు ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోవర్ట్ రాజకీయాలు తనను ముంచాయని, మునుగోడు ఉప ఎన్నికల ఫలితంపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి మరోసారి స్పందించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అంగబలం.. అర్థబలంతో ఖూనీ చేశాయని మీడియా సమావేశంలో మండిపడ్డారు. రెండు ప్రధాన పార్టీలు మునుగోడు ఉప ఎన్నికలో 500 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. మునుగోడు ఉప ఎన్నిక ప్రజల కోసం జరిగింది కాదు.. ఓట్లను డబ్బుతో కొనడం కోసమే జరిపినట్లుందని మండిపడ్డారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో డబ్బు.. మంది మార్బలం.. మద్యం పంపిణీ చేసి.. ప్రలోభాలకు గురిచేస్తే.. బీజేపీ నేతలు కేంద్ర మంత్రులు, ఎంపీల ద్వారా డబ్బు విచ్చలవిడిగా పంపిణీ చేసి ఓటర్లను ప్రభావితం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే కోవర్టు రాజకీయాలే ప్రధానపాత్ర పోషించాయని..కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోవర్ట్ రాజకీయాలు కాంగ్రెస్ పార్టీని డ్యామేజ్ చేశాయని ఆరోపించారు. ఈ విషయం హైకమాండ్ దృష్టికి కూడా వెళ్లిందని.. వెంకట్ రెడ్డిపై హై కమాండ్ చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇంత అనైతిక రాజకీయాలను తానెప్పుడూ చూడలేదన్నారు. మునుగోడులో బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు ధనబలంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాయని పాల్వాయి స్రవంతి ఆరోపించారు. ఓటర్లను ప్రలోభాలకు, భయాందోళ నకు గురిచేయడం ఆవేదన కలిగించిందన్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోవర్ట్ రాజకీయాలు కాంగ్రెస్ పార్టీ ని డ్యామేజ్ చేశాయని మండిపడ్డారు. తమ ఓటు బ్యాంక్ బీజేపీ వైపు టర్న్ అయ్యిందన్నారు. వెంకట్ రెడ్డి సంగతి హై కమాండ్ చూసుకుంటుందని... ఆయనపై చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. మునుగోడు ఉప ఎన్నిక పరిణామాలు చూశాక రాజకీయాలు చేయాలంటేనే భయమేస్తుందని స్రవంతి తెలిపారు.




# చలన చిత్రం

## ఎన్ని సినిమాలు వస్తున్నా..క్రేజ్ తగ్గని కాంతారా




ఇంకా కొన్ని చోట్ల 'కాంతార' హవానే నడుస్తుంది. కొత్త సినిమాలు రిలీజవుతున్నా కూడా ఈ చిత్రానికి ఆదరణ తగ్గడం లేదు. 'కేజీఎఫ్' తర్వాత ఆ స్థాయిలో ఇండియా వైడ్‌గా ఈ సినిమా మంచి క్రేజ్ తెచ్చుకుంది. భారీ అంచనాల నడుమ సెప్టెంబర్ 30న కన్నడలో రిలీజైన ఈ చిత్రం అంతే భారీ స్థాయిలో కలెక్షన్‌లు సాధిస్తుంది. ఇప్పటికే రూ.200 కోట్ల మార్కును క్రాస్ చేసి కన్నడలో సరికొత్త రికార్డు సృష్టిస్తుంది. ఈ చిత్రంలో నటుడిగా, దర్శకుడిగా రిషబ్‌శెట్టి పర్‌ఫార్మెన్స్‌కు ఫిదా అవని ప్రేక్షకుడు లేడు. ఇక కన్నడలో అత్యధిక మంది వీక్షించిన సినిమా సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. ఈ సినిమాకు అన్ని భాషల ప్రేక్షకుల నుండి భారీ డిమాండ్ ఏర్పడటంతో పలు భాషల్లోకి డబ్ చేసి రిలీజ్ చేశారు. తెలుగుతో పాటు హిందీ, తమిళం, మలయాళ భాషల్లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేశారు. ఇక రిలీజైన ప్రతి భాషలో భారీ వసూళ్ళను సాధిస్తూ డబుల్ బ్లాక్‌బస్టర్ నిలిచింది. ఇదిలా ఉంటే ఈ సినిమా ఓటీటీ రిలీజ్ కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. కాగా తాజాగా కాంతార ఓటీటీ రిలీజ్‌కు సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. ఈ చిత్ర హక్కులను అమెజాన్ ప్రైమ్ సంస్థ దక్కించుకున్న విషయం తెలిసిందే. కాగా ఈ సినిమాను నవంబర్ 18నుండి స్ట్రీమింగ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తుంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. గతంలో కూడా నవంబర్ 4నుండి కాంతార ఓటీటీలోకి రానున్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అయింది. అయితే వాటిపై చిత్రబృందం రూమార్స్ అంటూ క్లారిటీ ఇచ్చింది. హోంబలే సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రిషబ్‌కు జోడీగా సప్తమి గౌడ హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రాన్ని తెలుగులో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ రిలీజ్ చేశాడు. రూ.2 కోట్లతో హక్కులను కొనుకున్న అల్లు అరవింద్ ఇప్పటికే పది రెట్ల లాభాలను పొందాడు. ఇక ఇటీవలే ఈ చిత్రం హిందీలో రూ.50 కోట్ల క్లబ్‌లో అడుగుపెట్టింది.

## ఆకాశ్

# పూరికి కలసిరాని టైమ్

### చోర్‌బజార్ ఫెయిల్యూర్‌తో నిరాశ



పూరి జగన్నాథ్ వారసుడిగా తెరంగేట్రం చేసిన ఆకాష్ కి ఇంకా సరైన సక్సెస్ పడలేదు. శక్తివంచన లేకుండా శ్రమిస్తున్నా ఫలించడం లేదు. ఇటీవలే 'చోర్ బజార్' తో ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. ఆ సినిమా కూడా ఆకాష్ అంచనాలు అందుకో లేకపోయింది. అంతకు ముందు రెండు సినిమాలు సోసోగానే రాణించాయి. కానీ ఆ సౌండింగ్ ఇప్పుడున్న పోటీలో సరిపోదు. బ్లాక్ బస్టర్ కొట్టి రేసులో ఉంటే తప్ప లెక్కలోకి రాని పరిస్థితి. మరి ఆకాష్ తాజా పరిస్థితి మాత్రం పూర్తి ప్రతికూలంగానే కనిపిస్తుంది. 'చోర్ బజార్' వైఫల్యంతో మరింత బ్యాడ్ ఫేజ్ లోకి జారుకున్నాడు. అటు పూరి పరిస్థితి సరిగ్గా లేదు. ఇటీవల ఆయన తెరకెక్కించిన 'లైగర్' రిలీజ్ అయి ఎలాంటి పరిస్థితులు ఎదుర్కుంటుందో? తెలిసిందే. పూరి ఇప్పుడున్న స్థితిలో తనయుడితో సొంతంగా సినిమా నిర్మించలేదు. బయ్యర్లుకి చేసిన ప్రామిస్ ని ముందుగా నిలబెట్టుకోవాలి. ఆ తర్వాత కొత్త సినిమా ఆలోచన చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం వాటి తాలుకా సెటిల్మెంట్ లో బిజీగా ఉన్నారు. మరి ఆకాష్ పరిస్థితి ఏంటి? అంటే లాంగ్ గ్యాప్ తప్పదనే ఫిలిం సర్కిల్స్ లో చర్చకొస్తుంది. ప్రతిభావంతుడే అయినా ఇంకా మార్కెట్ ని బిల్డ్ చేసుకోలేదు. నటుడిగా ఇప్పుడిప్పుసడే ఎదుగుతున్నాడు. తనిన నమ్మి కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టదని ఆకాష్ నే స్వయంగా తన స్టామినా గురించి ఓ సందర్భంలో రివీల్ చేసాడు. నటుడిగా ఎదిగే ప్రాసస్ లో నే ఉన్నానని...సరైన సక్సెస్ పడిన తర్వాత నాన్నతో నేనే సినిమా చేస్తానని గర్వంగా ప్రకటించాడు. అంతవరకూ ఆకాష్ వెయిట్ చేయాల్సిందే. బయట బ్యానర్లలో అవకాశాల కోసం సీరియస్ ప్రయత్నాలు చేయాలి. ఆడిషన్ లో సెలక్ట్ కావాలి. ఆ తర్వాతే ఛాన్స్. ఇవన్నీ ఆకాష్ కి కొత్తేం కాదు. తండ్రి బాటలోనే తనయుడి ప్రయాణం సాగిస్తున్నాడు. కష్టాన్ని నమ్ముకుని ముందుకెళ్తున్నాడు. నెపోటిజం ని అడ్వాంటేజ్ గా తీసు కుని అవకాశాలు అందుకోవడం లేదు. ఇండస్ట్రీలో సక్సెస్ ..నేమ్ అన్ని నాన్న కారణంగా కాకుండా..స్వయంగానే సంపాదించాలని కమిట్ మెంట్ ఉన్న కుర్రాడు. ఆ రకమైన కష్టాన్ని మాత్రమే నమ్ముకుని ముందుకు సాగుతున్నాడు. తన మాటల ద్వారానే తన లో మెచ్యూరిటీ బయట పడుతుంది. మరి ఇవన్నీ దాటుకుని కొత్త ఛాన్స్ అందుకుంటాడా? లేక లాంగ్ బ్రేక్ తీసుకుంటాడా? అన్నది చూడాలి.

# విడుదలకు సిద్ధంగా వారసుడు

ఈ ఏడాది 'బీస్ట్'తో భారీ పరాజయం సాధించిన విజయ్.. 'వారసుడు' సినిమాతో ఎలాగైనా మంచి కంబ్యాక్ ఇవ్వాలని చూస్తున్నాడు. వంశీ పైడిపల్లి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులలో బిజీగా ఉంది. ఇప్పటికే చిత్రం నుండి రిలీజైన పోస్టర్‌లు సినిమాపై మంచి అంచనాలు నెలకొల్పాయి. కాగా విజయ్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న వారసుడు ఫస్ట్ సింగిల్ శనివారం సాయంత్రం రిలీజ్ కానుంది. ఈ క్రమంలో తాజాగా చిత్రబృందం పాటకు సంబంధించిన స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేసింది. విజయ్, రష్మిక రొమాంటిక్ లుక్‌తో ఈ పోస్టర్‌ను చిత్రబృందం డిజైన్ చేశారు. 'రంజితమే' అంటూ సాగే ఈ పాట గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. థమన్ సంగీతం అందించిన ఈ పాటను ఎమ్.ఎమ్ మానసితో కలిసి విజయ్ ఆలపించాడు. యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, పీవీపీ పతాకాలపై దిల్ రాజు, శిరీష్, పరమ్ వి పొట్లూరి, పెరల్ వి పొట్లూరి







## గాలోడు ట్రైలర్ విడుదల

బుల్లితెరపై కమెడియన్‌గా, హోస్ట్‌గా అలరిస్తున్న సుడిగాలి సుధీర్, హీరోగానూ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నాడు. వాటిలో 'గాలోడు' చిత్రం ఒకటి. రాజశేఖర్ రెడ్డి పులిచర్ల దర్శకుడు. గెహాన సిప్పి హీరోయిన్‌గా నటిస్తోంది. నిన్న ఈ మూవీ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో సుధీర్ మాస్ లుక్‌లో మెస్మరైజ్ చేస్తున్నాడు. 'మా ఊళ్లో నన్ను కుర్రాడు అనరు. కొవ్వోడు అంటారు' అంటూ తన క్యారెక్టర్‌ని పరిచయం చేశాడు. అలాగే 'వాడిది మామూలు రేంజ్ కాదు మాఫియా రేంజ్, సైనైడ్, యాసిడ్ కంటే డేంజర్‌రా వాడు. రాక్షసుల గురించి పుస్తకాల్లో చదివాను, విన్నాను మొట్టమొదటి సారి వీడిలో చూశాను సార్' అనే డైలాగ్స్‌తో సుధీర్ పాత్రపై క్యూరియాసిటీ పెంచారు. తను చేసిన యాక్షన్ ఎపిసోడ్స్‌తో పాటు డ్యాన్స్ మూమెంట్స్ హైలైట్‌గా ఉన్నాయి. గెహాన, సప్తగిరి, షకలక శంకర్ కామెడీ ట్రాక్ కూడా బాగుంది. మొత్తానికి ట్రైలర్‌తో సినిమాపై ఇంటరెస్ట్ క్రియేట్ చేశారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in